

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## కాంగ్రెస్‌ను అణచివేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్ర

- పిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్

**తాండూరు, మార్చి 24, ప్రభాతవార్త :**
కాంగ్రెస్‌ను అనచివేసేందకు కేంద్రంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీలు కుట్ర పన్నాయని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ తీవ్ర స్థాయిలో ద్వజమెత్తారు. నిర్బంందాలు, దాడులు తమను నిరోధించలేవని స్పష్టం చేశారు. రాహూల్‌గాంధీపై కేంద్రం అనుసరిస్తున్న విధానం శోచనీయమని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదాని లక్షల కోట్ల రూపాయల కుంభ కోణానికి తెరతీశారంటూ రాహుల్‌గాంధీ లేవనెత్తిన అంశాలను పక్కదారి పట్టించేందకు, ఆయన గొంతును నొక్కేందుకు కుట్రపన్నారని ఆరోపించారు. అదేవిదంగా తెలంగాణలో పేపర్ లీకేజీపై స్పష్టమైన ప్రకటన చేసిన రేవంత్‌రెడ్డిని అనచివేసేందకు ముఖ్యమంత్రి కేసిఆర్ కుట్రపన్నారని ఆరోపించారు. గ్రూప్ 1 పేపర్ లీకేజీ వల్ల ఎంతోమంది నిరుద్యోగుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయని ధారాసింగ్ అన్నారు.

# మానవసేవే..మాధవసేవ

**-ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలి**
**-విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితారెడ్డి**

**చేవెళ్ళ,మార్చి 24, ప్రభాతవార్త**
మానవసేవే.. మాధవసేవని, సమాజంలో ప్రతి ఒక్కరు సేవాభావంను అలవర్చుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితారెడ్డి సూచించారు.ఆకస్మికంగా గుండె పోటుతో చనిపొతున్న వారిని సిపిఆర్‌తో రక్షించవచ్చని, ప్రతి ఒక్కరు సిపిఆర్‌పై అవగాహన కలిగిఉండాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితారెడ్డి సూచించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి మనిషి జీవితం అత్యవసర పరిస్థితులలో ఏలా రక్షించాలనే అంశంపై అవగాహన సదస్సును రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితారెడ్డి మాట్లాడుతూ జీవనశైలి ఆహరపు అలవాట్లు మారడంతో ప్రపంచవ్యాప్తంగా సడన్ కార్డియాక్ అరెస్టులు పెరిగి గుండె పోటులు వచ్చి చనిపోవడం జరుగుతుందని, వెంటనే సిపిఆర్‌లు చేయగలిగితే ప్రాణపాయంను కాపాడవచ్చన్నారు. గుండె పోటు వచ్చినప్పుడు వైద్యుని కోసం వేచి చూడకుండా వెంటనే సిపిఆర్ నిర్వహించడం ద్వారా మరణాలు తగ్గంచవచ్చన్నారు.అ దిశగా శిక్షణ పోందిన ట్రైనర్లతో శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వాసుపత్రుల్లో పుట్టబోయో బిడ్డను అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. అరోగ్యమే మహభాగ్యం అంటే సమాజానికి ఆరోగ్యకరమైన మానవ వనరులను అందించడానికి ప్రభుత్వం చిత్తశుద్దితో కృషి చేస్తుందన్నారు. గ్రామ స్దాయి నుండి జిల్లా స్థాయి వరకు సర్వసభసమావేశాలు నిర్వహించి అంగన్‌వాడి, మహిళ సమాఖ్యసంఘాల ద్వారా ప్రజలకు సిపిఆర్‌లపై అవగాహన కల్పించాలన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్ర ప్రజలకు కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలను అందిస్తున్నామన్నారు. పట్టణాల్లో బస్తీ దవాఖానాలు, పల్లెల్లో పల్లె దవాఖానాలు వంద పడకల ఆసుపత్రులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యాన్ని ఇంటికి వెల్లి బీపి. షుగర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూళన దినోత్సవం సందర్బంగా పోస్టర్‌ను విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ హరిష్ మాట్లాడుతూ ఇటీవల వయస్సుతో నమిత్తం లేకుండా చాలా మంది గుండె పోటుతో చనిపోతున్నారని, వారికి సకాలంలో సిపిఆర్ అంటే ప్రజలతో చాలా మందికి అవగాహన వచ్చిందన్నారు. గుండెపోటు అని నిర్ధారణ వచ్చిన వెంటనే 108 అంబులేన్స్‌కు ఫోన్ చేసి నిమిషంలో 100 నుండి 120 సార్లు గుండెపై రెండు చేతులతో ఫుష్ ఆఫ్ చేస్తూ మధ్య మధ్య ఉపిరి అందిస్తుందన్నారు. నగరంలో ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ సిపిఆర్ చేయడం ద్వారా ఓ వ్యక్తి ప్రాణాలు కాపాడారన్నారు. జిల్లాలో శిక్షణ పోందిన మాస్టర్ ట్రైనీ బృందాలతో శిక్షణ ఇస్తున్నామన్నారు. గుండెకు సంబంచిన అత్యవసర పరిస్థితుల్లో మనిషి జీవితాన్ని కాపాడాటానికి సిపిఆర్‌పై అవగాహన కల్గిఉండాలన్నారు. సాటి మనిషికి సహయం చేసే దోరణిని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, ఏమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి,జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, దయానంద్, ఆదనపు కలెక్టర్ ప్రతీక్‌జైన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు, వైద్య అధికారులు తదితరులు పాల్గోన్నారు.



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణలో సిపిఆర్‌ను ఏలా చేయాలో చూపిస్తున్న మంత్రి సబితారెడ్డి,కలెక్టర్ హరిష్



కంటి వెలుగులో బాగంగా కంటి అద్దాలను అందజేస్తునన్న మంత్రి సబితారెడ్డి,కలెక్టర్ హరిష్

## క్షయ వ్యాధి గురించి అవగాహన కల్పించాలి

-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** క్షయ వ్యాధి లక్షణాల గురించి అందరికీ అవగాహన కల్పించాలని కలెక్టర్ నారాయణ రెడ్డి సూచించారు.శుక్రవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా వైద్యశాఖ అధికారులు,ఏఎన్ఎంలు ఆశావర్కర్లు,పాఠశాల విద్యార్థులు క్షయ వ్యాధి నిర్మూలనపై చేపట్టిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..క్షయ వ్యాధితో బాధపడుతున్న వారికి చికిత్స కొరకై సరైన మార్గం చూపించాలని కలెక్టర్ సూచించారు.క్షయ వ్యాధి నివారణ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా,చురుగ్గా పాల్గొనాలని కలెక్టర్ అన్నారు.క్షయ వ్యాధి వచ్చినవారు పూర్తి కాలం మందులు వాడాలని అప్పుడే క్షయ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చునని విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు.వ్యాధి సోకిన వారికి అన్ని పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేయడంతో పాటు ఉచిత చికిత్స అందించడం జరుగుతుందని విషయం కూడా స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.క్షయ వ్యాధి నిర్ధారణ జరిగినట్లయితే ప్రతి నెల పోషణ భత్యం కింద చికిత్స పూర్తి అయ్యేవరకు నెలకు 500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.క్షయ వ్యాది అంతానికి అందరం కలిసి పని చేయాలని చేయని వారిని మన జీవిత ఆశయంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా క్షయ వ్యాధి నివారణపై ప్రతిజ్ఞ చేసిన అనంతరం ప్లే కార్డుల ప్రదర్శనతో కలెక్టర్ కార్యాలయం నుండి మొదలుకొని వికారాబాద్ పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పాల్వన్ కుమార్,క్షయ వ్యాధి ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ రవీందర్ యాదవ్,జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్‌లతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి మల్లారెడ్డిని కలిసిన కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి

**శామీర్‌పేట, మార్చి 24, ప్రభాతవార్త**
రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డిని మర్యాద పూర్వకంగ మంత్రి నివాసంలో కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అప్జల్‌ఖాన్ కలిసి సన్మానించారు. శుక్రవారం రంజాన్ మాసం ఆగమనంతో పాటు ఉగాది పండుగను పురస్కరించుకుని మంత్రి మల్లారెడ్డిని మర్యాద పూర్వకంగ కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపినట్లు ఎండి అప్జల్ ఖాన్ పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం పని చేస్తూ ఉద్యమంలో పనిచేస్తూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతంకు ముందు నుంచి ఆహార్నిశలు కృషి చేస్తున్నందున ఎండి అప్జల్‌ఖాన్‌ను మంత్రి మల్లారెడ్డి అభినందించి మంచి భవిషత్ ఉంటుందని సూచించారు. దీనిలో ఆయనతో పాటు బిఆర్ఎస్ నాయకులు బుర్క వెంకటేశ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి మల్లారెడ్డిని కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అప్జల్‌ఖాన్ కలిసి సన్మానించిన దృశ్యం

## కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయుల నిరసనల వెల్లువ

**-పెండింగ్ బిల్లులు నెలాఖరులోపు చెల్లించాలి**
**-టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు పాపన్నగారి మాణిక్‌రెడ్డి డిమాండ్**
**-ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ధర్నా**
**-డిటిఓకు వినతిపత్రం అందజేసిన వైనం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 24, ప్రభాతవార్త**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు ధర్నా చేసి ప్రభుత్వ తీరుపట్ల నిరసనలు తెలియజేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపు మేరకు ధర్నా చేసి నిరసనలు తెలియజేశారు. ఉపాధ్యాయుల సమస్యలను, ఆర్థిక పర ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఆ తరువాత జిల్లా కలెక్టరేట్‌లోని డిటిఓను కలిసి వినతి పత్రం అందజేసి రాష్ట్ర ప్రభుత్వానికి ఉపాధ్యాయుల సమస్యలను తెలియజేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. ఈ సందర్బంగ పాల్గొన్న టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు పాపన్నగారి మాణిక్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయుల వేతనాలు ఒకటో తేదీన చెల్లించాలని, ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న వాటిని జిపిఎఫ్, మెడికల్, డి.ఎ,పిఆర్‌సి వంటి అనేక రకాల బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో పెట్టి ఉపాధ్యాయులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ జిల్లా ట్రెజరీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు నిర్వహించారు. ఉపాధ్యాయ సంఘాల పోరాటా కమిటీ (యుఎస్‌పిసి) మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందన్నారు. ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని, మూడు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఉపాధ్యాయుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని, ఉపాధ్యాయ సమస్యలు అన్ని కూడ ఈ నెలాఖరులోగా పరిష్కరించాలని మాణిక్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ తరువాత ఉపాధ్యాయ సంఘ నాయకులు కలిసి జిల్లా డిటిఓను కలిసి వినతిపత్రాన్ని అందజేశామన్నారు. ఈ ధర్నా,నిరసన కార్యక్రమంలో యుఎస్‌పిసి, టిఎస్‌యుటిఎఫ్ మేడ్చల్ జిల్లా వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రేమ్‌కుమార్,బ్రహ్మచారి,రాఘవేందర్, ఎం.కవిత, రేణకాబాయి, పి.నిరంజని,వెంకటేశ్వర్లు, ఎం.రాకేశ్, శ్రీనివాస్, పురుషోత్తం, శ్రీనివాస్, పి.తిరుమలేశ్, పి.తిరుపతి, ఎం.హరిచంద్, డి.కరుణాకర్, కెవిబి రెడ్డి, వి.అలివేలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



.జిల్లా డిటిఓకు వినతిపత్రంను అందజేసిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు

## కీసరలో ముగిసిన సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు



కీసరలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్ దంపతులు,వేద పండితులు,గ్రామ ప్రజలు

**కీసర,మార్చి24,ప్రభాతవార్తః**
కీసరలో పురాతన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ జీర్ణోద్ధరణలో భాగంగా నిర్వహిస్తున్న సీతారామచంద్ర,లక్ష్మణ,హనుమాన్ విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిసాయి.విగ్రహ పునః ప్రతిష్ట వైదాహిక కార్యక్రమాల్లో మూడవ రోజైన శుక్రవారం ఉదయం ప్రతిష్టాంగ హోమాలు, ధ్వజ స్దంభం ఏర్పాటు,గర్తన్యాసం,అశ్విని నక్షత్ర మేష లగ్నంలో యంత్ర ప్రతిష్టాపన,పిదప మూర్తి ప్రతిష్ట,ప్రాణ ప్రతిష్ట,మహ పూజ,బలిహరణం, పూర్ణాహుతి,శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం,మహదాశీర్వచనం,ఋత్విక్ సన్మానం,తీర్ధ ప్రసాద వితరణ తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. విగ్రహ ప్రతిష్టలలో చివరి రోజు కావడంతో గ్రామ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్నారు.

**స్వామివారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు ః**



శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ,హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

కీసరలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని శుక్రవారం పలువురు దర్శించుకున్నారు.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, హుజూరాబాద్ ఏమ్మెల్యే ఈటల రాజేందర్,జడ్చర్లకు చెందిన కాశీ మలయాల స్వామి పీఠాధిపతులు సర్వేశ్వర ఆనందగిరి స్వామిజీ,ఆచార్య పరమాత్మ నందగిరి,దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్,టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డిలు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పంచాయితీ కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వాలి : కొప్పు భాష

**యాచారం, మార్చి 24 ప్రభాతవార్త**
గ్రామపంచాయితీ కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వాలని కోరుతూ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష ఆధ్వర్యంలో పంచాయితీ కార్మికులు శుక్రవారం మండల ఎంపీడీవో విజయలక్ష్మికు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీల్లో పనిచేసే కార్మికుల్లో ఎక్కువ మంది ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారే ఉన్నారని, సక్రమంగా వేతనాలు ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అరకొరగా ఇచ్చే రూ. 8500 వేతనాన్ని సైతం నెల నెలా ఇవ్వకపోవడంతో కుటుంబాలు గడవడం కష్టంగా మారిందన్నారు. వేతనాలను నెలవారీగా సక్రమంగా ఇవ్వాలని, పంచాయితీ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించాలన్నారు. అదే విధంగా పంచాయితీ కార్మికులకు దళిత బంధు పథకాన్ని పంచాయితీ సిబ్బందికి ప్రాధాన్యత ఇచ్చి అమలు చేయాలన్నారు. జీవో 60 ప్రకారం పంచాయితీ కార్మికులకు నెలవారీ వేతనం రూ. 16500, బిల్ కలెక్టర్‌లు, కారోబార్లకు రూ.19500, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ. 22700 అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికార్ రమేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జంగయ్యగౌడ్, బిజెపి సీనియర్ నాయకులు నారిమళ్ల రమేష్, జోగు నర్సింహ, ఉపాధ్యక్షులు పత్తి రాజు, బైకని పాండు, ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, మధు, బిజెవైఎం ప్రధాన కార్యదర్శులు నాగరాజు, శ్రీనాధ్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవో విజయలక్ష్మికి వినతిపత్రం అందిస్తున్న ఎస్సీ మోర్చా, బిజెపి నాయకులు

## జిల్లాలో పనులు పురోగతి : జిల్లా కలెక్టర్

-వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వైనం



మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు,సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 24, ప్రభాతవార్త**
జిల్లాలో ప్రభుత్వ సూచనల మేరకు పనులు పురోగతిలో ఉన్నట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం నగరం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి కంటి వెలుగు, సమగ్ర మహిళా ఆరోగ్యకార్యక్రమం, ప్రభుత్వ ఉత్తర్వులు 58,59,76,118కింద రెగ్యులరైజేషన్, పట్టాలు పంపిణీ, సోషల్ వెల్ఫేర్ హౌస్‌సైట్లు, పిఎంఎంఐ అర్బన్, డబుల్‌బెడ్‌రూమ్స్, పోడు భూములు, వేసవి వేడి తరంగాల కోసం సంసిద్దత, అగ్నిప్రమాదాల నివారణ, ఐడిఓసిల ఆక్యుపెన్సీ, నిర్వాహణ, పదవతరగతి, ఇంటర్, డిగ్రీ వార్షిక పరీక్షలు, హరితహారం, పలు అంశాలపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ కార్యక్రమాల పురోగతికి తగు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగ పాల్గొన్న మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను ప్రభుత్వం సూచించిన విధంగ పక్కాగా అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాలు ఎప్పటికపుడు అమలు చేస్తున్నామని ఆయన వివరించారు. జిల్లాలో ప్రభుత్వ ఉత్తర్వులు జిఓలు 58,59,118కి సంబంధించి మార్చి 30వ తేదీ వరకు పూర్తి స్థాయిలో క్లియర్ చేస్తామని ఈ విషయంలో తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ అమోయ్‌కుమార్ వివరించారు. జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచటానికి కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ సూచనలు,ఆదేశాలు తప్పనిసరి పాటిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమంత వాహనంపై ఊరేగిన శ్రీనివాసుడు

**-అంగరంగ వైభవంగా లంకాదహన కార్యక్రమం**
**-శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ముగిసిన ప్రధాన ఘట్టం**
**-భారీగా తరలివచ్చిన భక్త జన సందోహం**
**-గోవిందా నామస్మరణలతో మారుమ్రోగిన వేంకటేశ్వర స్వామి ఆలయం**



హనుమంత వాహనంపై ఊరేగుతు భక్తులకు దర్శనమిస్తున్న శ్రీవారు

**కొడంగల్,మార్చి 24ప్రభాతవార్త**
కొడంగల్ శ్రీమహాలక్ష్మి వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా కలియుగ వైకుంతుడు శ్రీనివాసుడు సింహ వాహనంపై ఊరేగుతు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం టీటీడీ వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం తిరుమల తిరుపతి దేవస్దానంలో నిర్వహించే ఉత్సవాల మాదిరిగానే శాస్త్రోక్తంగా టీటీడీ అర్చక బృంధం బాలాజీ తదితరులు స్వామివారి సుప్రభాత సేవతో మొదలుకొని ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం విశేష అలంకరణలతో ఆలయంలో స్వామివారికి వసంతోత్సవ కార యక్రమాన్ని భక్తుల కొలహలం మద్య చేపట్టారు.ప్రత్యేక పూజల అనంతరం శ్రీవారు సింహ వాహనంపై బాలాజీ మాడ వీధుల్లో స్వామివారు ఊరేగుతు భక్తులకు దర్శనమివ్వగా మంగళహరతులతో స్వామివారిని దర్శించుకొని భక్తులు పులకించిపోయారు.బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక ఆకర్శణగా నిలుస్తున్న శ్రీవారి ఊయ్యాల సేవ కార్యక్రమంలో ప్రతి రోజు రాత్రి ఉంజల్ మండపంలో నిర్వహిస్తున్న బాలాజీ పాడుతా తీయగా సాంస్కృతిక కార్యక్రమం ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటుంది.వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు భక్తి పాటలు,నృత్యాలతో అలరిస్తుండగా నెల్లూరు వారి నాదస్వర బృధంచే నిర్వహిస్తున్న గాన కచేరి భక్తులను అలరింపజేస్తుంది.కాగ బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టంగా పేరొందిన లంకాదాహన కార్యక్రమాన్ని గురువారం అర్ధరాత్రి జాతర స్దలంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.శ్రీలక్ష్మిహారాధ్యభరణములతో పాటు టీటీడీ శేషవస్త్రాలతో స్వామివారికి ప్రత్యేక అలకంరణలతో గరుడ వాహనంపై ఆలయం నుంచి జాతర స్దలం వరకు శ్రీనివాసుడు ఊరేగుతు భక్తులకు దర్శనభాగ్యం కల్పించగా శ్రీనివాసా గోవిందా..శ్రీవేంకటేశా గోవిందా..భక్తవత్సల గోవిందా.. భాగవత్ ప్రియా గోవిందా అంటూ భక్తుల గోవింద నామస్మరణల మద్య స్వామివారి ఉత్సవ ఊరేగింపు కొనసాగింది.జాతర స్దలంలో శ్రీవారికి ప్రత్యేక పూజల అనంతరం అర్ధరాత్రి సమయంలో లంకాదహన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.లంకాదహన కార్యక్రమంలో భాగంగా రెండు గంటల పాటు రంగురంగులు మిరిమిట్లు గొలిపే బాణసంచా కాలుస్తుండగా చిన్నారులు, యువకులు కేరింతలతో ఆనందోత్సవాల మద్య లంకాదహన కార్యక్రమం కన్నుల పండువగా కొనసాగింది.బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక ఘట్టంగా పేరొందిన లంకాదహన కార యక్రమానికి కొడంగల్ పరిసర గ్రామాలతో పాటు తాండూర్,మహబుబ్‌నగర్,పరిగి,హైద్రాబాద్ తదితర ప్రాంతాలతో పాటు కర్నాటక,మహరాష్ట్రాల్లోని యాద్గిర్,గురి మ్రట్‌కల్,సేడం,గుల్బర్గా,షోలాపూర్ తదితర ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో జాతర స్దలం భక్త జనసందోహంతో నిండిపోయింది.

## నిరుద్యోగుల శాపం కెసిఆర్‌కు తగులుతుంది : వీఎస్ఆర్

**కొందుర్గు, మార్చి 24, (ప్రభాతవార్త) :** పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలను లీకేజీ అంశంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి నిరుద్యోగుల శాపం తప్పక తగులుతుందని కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గఇంఛార్జీ, పీసీసీ కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం కొందుర్గు వచ్చిన ఆయన స్థానిక ఇందిర భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ.. రాత్రింబవళ్లు కష్టపడి చదివిన నిరుద్యోగులు పరీక్షా వ్రాయడడానిఇ సిద్ధం కాగా ప్రభుత్వ నిర్లక్ష్యంతో పేపర్ లీకేజ్ కావటంతో వారి ఆశలు ఆడియాశలయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉప ఎన్నికల సమయంలో కేసీఆర్ మాయ మాటలు చెప్పి గెలుపొందిన తర్వాత మాట తప్పారని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో ఉమ్మడి మండలాల పార్టీఅధ్యక్షులు రాజు, కృష్ణారెడ్డి, నాయకులు చంద్రశేఖర్, నరేందర్, భ్యాగరి రవి, గోవర్ధన్‌గౌడ్, రామస్వామి పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్.

## కెసిఆర్ పాలన రజాకార్లను తలపిస్తుంది : విజయశాంతి



తీన్మార్ మల్లన్న కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న విజయశాంతి

**బోడుప్పల్, మార్చి 24 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ పాలన రజాకార్ల మాదిరిగా ఉందని బిజెపి నాయకురాలు విజయశాంతి అన్నారు. తీన్మార్ మల్లన్న అరెస్టు విషయంలో స్పందించి పీర్జాదిగూడలోని ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ నేతలు చేస్తున్న అక్రమాలను మల్లన్న బయట పెడుతున్నాడనే అక్కసుతోనే ఆయనపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ నేతల అక్రమాలు ప్రచారం చేసే అన్ని మీడియా సంస్థలపై కేసులు పెడుతున్నారని అన్నారు. మల్లన్న కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. విజయశాంతితోపాటు బిజెపి మహిళా మోర్చా మేడ్చల్ అధ్యక్షురాలు కోళ్లపూడి విజయలక్ష్మి, నాయకులు అనిల్‌రెడ్డి, రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రి పంపిణీ



దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని ఉచితంగ దాత అందజేసిన దృశ్యం

**శామీర్‌పేట, మార్చి 24, ప్రభాతవార్త**

దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని స్వర్గీయ బిరెంకబాయి దేవేందర్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు దాత శ్రావంత్‌రెడ్డి ఉచితంగ అందజేశారు. దీనిలో ఆయనతో పాటు 11వ వార్డు కౌన్సిలర్ పి.నర్సింగ్‌రావుగౌడ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డిలు పాల్గొని వాటిని విద్యార్థులకు పంపిణీ చేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని ఉచింతంగ పంపిణీ చేశారు. వచ్చె నెల 4వ తేదీ నుంచి పదవతరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్నందున విద్యార్థులకు చేయూత నివ్వటానికి ముందుకు రావటం ప్రాధాన్యత ఏర్పడింది. అయితే గత 6సంవత్సరాల నుంచి బిరెంకబాయి దేవేందర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శ్రావంత్‌రెడ్డి విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని పరీక్షల ముందు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ఈ సారి కూడ అదే విధంగ వాటిని పంపిణీ చేశారు. విద్యార్థుల మంచిగ చదవి పరీక్షలు భాగ రాసి మంచి ఫలితాలు సాధించాలని వారు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఆ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు స్వరూపారాణి, ఉపాధ్యాయులు హరికృష్ణరెడ్డి, సుధాకర్, తిరుమలప్రసాద్, ఎస్తర్‌రాణి, సుధాకర్‌రెడ్డి, ప్రశాంత్‌నాయక్, రాంమోహన్‌రావు, మంజులత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తపస్ దుద్యాల్ మండల నూతన కమిటీ ఎన్నిక

**బొంరాస్‌పేట్, మార్చి24, ప్రభాతవార్త :** నూతన మండలం దుద్యాల్‌లో తపస్ ఉపాధ్యాసంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటయ్య అధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన కమిటీ ఎన్నికను నిర్వహించారు. దుద్యాల్ మండల గౌరవ అధ్యక్షులుగా వెంకయ్య, అధ్యక్షులుగా సిద్ధుమల్లేష్, ఉపాధ్యాక్షులుగా శ్రీనివాస్, తేజస్విని, మండల ప్రధాన కార్యదర్శిగా శంకరప్ప, సహయకార్యదర్శిగా సక్కుబాయి, ప్రధానకార్యదర్శిగా వెంకటేష్, కోశాధికారిగా శ్రీకాంత్, సంస్కృతిక కార్యదర్శి రమా, డివిజన్ ఇన్‌చార్జీగా శంకరప్పను నూతన కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులుగా బాలరాజ్, ఎన్నికల అధికారిగా మల్లికార్జున్, బొంరాస్‌పేట్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ పంచాయతీ అవార్డ్సు ప్రదానం

**మొయినాబాద్, మార్చి 24, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు జాతీయ పంచాయితీ అవార్డ్సు కార్యాక్రమం నిర్విహించనున్నట్లు ఎంపీపీ నక్షత్రం జేవంత్ ఓ ప్రకటనలో తెలిపారు, జాతీయ పంచాయితీ అవార్డ్స్‌ల కోరకు థీమ్ వారీగా ఎంపిక కాబడిన గ్రామ పంచాయితీలకు డీన్ దయాల్ ఉపధ్యాయ పంచాయితీ స్టేట్ వికాస్ పురస్కార సర్టిఫికెట్లు మరియు సర్పంచ్‌లకు మండల ప్రాదేశిక సభ్యులకు సన్మానము చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అధ్యక్షతన పురస్కార కార్యాక్రమం, అవార్డు గ్రహితలకు సన్మాణం ఎమ్మెల్యే చేతులమీదుగా నిర్వహించను న్నట్లు తెలిపారు, అదే విధంగా మండల ఎంపీపీ నక్షత్రం జేవం త్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్‌లను అందజేయడం జరుగుతుందని తెలిపారు,

## ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం



ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**బొంరాస్‌పేట్, మార్చి24, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుకాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు శుక్రవారం నాడు అల్లిఖాన్ పల్లి, దుద్యాల్, లగచర్ల, హకింపేట్, ఈర్లపల్లి, నాందార్‌పూర్, బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకి పూర్వవైభవం తీసుకురావడం కోసం అందరం కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, మార్చి 24, ప్రభాతవార్త:** కొండాపూర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని ఫీడర్ మరమ్మత్తుల కారణంగా శనివారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఘట్‌కేసర్ ఏఇ సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. కొండాపూర్ 33/11 కేవీ ఉపకేంద్రం పరిధిలోని 11 అవుషాపూర్ ఫీడర్‌లో చెట్ల కొమ్మలు తొలగించే పనులు చేస్తున్నందున శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అవుషాపూర్, ఎస్‌పిఆర్ స్కూల్, ఆరోరా కళాశాల, అనురాగ్ కళాశాల, కేపాల్‌లో విద్యుత్ సరఫరా ఐదు గంటల పాటు ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఇ కోరారు.

### ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ నరసింహారెడ్డి

**కడ్తాల్, మార్చి 24 ప్రభాతవార్త :** కడ్తాల్ పట్టణంలో శుక్రవారం రోజున పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ప్రారంభాన్ని పురస్కరించుకుని కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి ముస్లిం సోదరుల మొదటిరోజు ఉపవాస దీక్షవిరమణ (ఇఫ్తార్) సందర్భంగా సాయంత్రం 6 గం.లకు కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో పాత మజీద్ (మజీద్ ఖుబా) దగ్గర ఆత్మీయ సమ్మిళిత సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి మార్గదర్శకులు సర్పంచులే



అవార్డు గ్రహీతలతో ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి



సర్పంచ్‌ను సన్మానిస్తున్న నాయకులు

**కుల్కచర్ల మండలంలో**

**కుల్కచర్ల మార్చి24;ప్రభాతవార్త;** గ్రామాలు అభివృద్ధి సాదించాలంటే ప్రజలచే ఎన్నుకోబడిన సర్పంచుల భాద్యత ఎక్కువగా ఉంటుందని పరిగి శాసనసభ్యులు కొప్పుల మహేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతి అవార్డుల సందర్భంగా మండల స్థాయిలో ఉత్తమ సర్పంచులుగా ఎంపికైన వివిద గ్రామాల సర్పంచులను ఆయన ఘనంగా సన్మానించి షీల్డ్, సర్టిఫికేట్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సత్యమ్మ హరిశ్చందర్, జడ్‌పిటిసి రాందాస్‌నాయక్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కెబి రాజు, కో ఆప్షన్ సభ్యులు జుబేర్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శంకర్‌నాయక్, ఎంపిడిఒ నాగవేణి, ఎంపిఒ కరీం, వివిద గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు, గ్రామ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట్ మండలంలో**

**బొంరాస్‌పేట్, మార్చి24, ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నాడు జాతీయ పంచాయతీ అవార్డులను సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు జడ్‌పిటీసి చౌహన్ అరుణదేష్ అందించారు. బొంరాస్‌పేట్ మండల పరిధిలోని 24గ్రామాలలో 9 ప్రధాన్యత అంశాలను పరిగణలోకి తీసుకోని వాటిని పరిశీలించారు. ఇందులో భాగంగా మండల స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎన్నికైన సందర్భంగా గ్రామసర్పంచ్‌లు, కార్యదర్శులను పూలదండ, శాలువతో వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పాండునాయక్, ఎపిఓ మల్లికార్జున్, మాజీ వైస్ ఎంపిపి నారాయణరెడ్డి, దుద్యాల్ అధ్యక్షులు చాంద్‌పాషా, సర్పంచ్ వెంకటమ్మ, కార్యదర్శి యాదయ్య, దోమ అంజిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**కొడంగల్ మండలంలో**

**కొడంగల్, మార్చి 24ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధిలో గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్‌లదే కీలకపాత్ర ఉంటుందని గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ అన్నారు. అజాదీ కా అమృత్ వారోత్సవాల్లో భాగంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతాత్ వికాస్ పురస్కార్ ఆవార్డులో భాగంగా కేంద్ర ప్రభుత్వం కొడంగల్ మండలస్థాయిలో 13 గ్రామ పంచాయతీలను ఆవార్డులకు ఎంపిక చేసింది. ఈక్రమంలో శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పాండు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ పంచాయతీ ఆవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులను ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ శాలువా, పూలమాలలతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందించారు. అనంతరం ఆవార్డులకు ఎంపికైన రావులపల్లి సర్పంచ్ ఆర్.రమేష్‌రెడ్డి, పర్సాపూర్ సర్పంచ్ సయ్యద్ అంజద్, హస్నాబాద్ సర్పంచ్ పకీరప్ప, అంగడిరైచూర్ సర్పంచ్ గోవిందు, అప్పాయిపల్లి సర్పంచ్ గీతాఠాకూర్, రుద్రారం, టేకుల్‌కోడ్, ఉడిమేశ్వరం, సంగాయపల్లి, కస్తూర్‌పల్లి, పెద్దనందిగామ, లక్ష్మీపల్లి, టేకుల్‌కోడ్ గ్రామాల సర ్పంచ్‌లతో పాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులను ఎంపీపీ సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రహిమత్‌ఖాన్, ఎంపీఓ శ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యులు ముక్తార్‌లతో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**పూడూరు మండలంలో**

**పూడూరు, మార్చి 24, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల అభిదృద్ధిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. 2023 సంవత్సరానికిగాను జాతీయ పంచాయతీ అవార్డుల్లో భాగంగా,



సర ్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులను సన్మానిస్తున్న ఎంపీపీ



పూడూరు మండల పరిషత్తు కార్యాలయంలో ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి చేతులమీదుగా ఉత్తమ పంచాయతీల అవార్డులు అందుకుంటున్న వివిధ గ్రామాల సర్పంచులు కార్యదర్శులు తదితరులు

మండల స్థాయి ఉత్తమ పంచాయతీల పురస్కారోత్సవంలో ఎంపికైన 18 పంచాయతీలకు శుక్రవారం పూడూరు మండల పరిషత్తు కార్యాలయంలో అవార్డులతోపాటు ప్రశంసా పత్రాలతో ఎంపిపి మల్లేశంతో కలిసి ఆయా గ్రామాల సర్పంచులను, కార్యదర్శులను సంన్మానించిన ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మేఘమాల, ఎంపిటిఓ ఉమాదేవి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పలుశాఖల అధికారులు, పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధుల కృషితోనే గ్రామాలాభివృద్ధి: మంత్రి

**-జాతీయ పంచాయతీ అవార్డుల ప్రదానం..సన్మానాలు**



ఘట్‌కేసర్‌లో చౌదరిగూడ సర్పంచ్ రమాదేవిని సన్మానిస్తున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, మార్చి 24, ప్రభాతవార్త:** ప్రజాప్రతినిధుల సమిష్టి కృషితోనే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో శుక్రవారం ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన జాతీయ పంచాయతీ అవార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఘట్‌కేసర్ మండలంలోని 11 గ్రామపంచాయతీలకు 27 అవార్డులు రాగా మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా ప్రజాప్రతినిధులకు అందజేశారు. క్లీన్అండ్‌గ్రీన్, గుడ్ గవర్నెన్స్, చైల్డ్, ఉమన్, ఫ్రెండ్లీ, హెల్తీ, వాటర్ సఫిసియెంట్, పేదరిక రహిత, సామాజిక భద్రత అంశాలలో రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ ఆదేశాల మేరకు 11 గ్రామపంచాయతీలకు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ కింద అవార్డులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా మంత్రి, అధికారులు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, గ్రామకార్యదర్శులను శాలువాలతో సన్మానించి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీల్లో ప్రభుత్వం హరితహారం, డంపింగ్‌యార్డులు, వైకుంఠధామాలు, క్రీడామైదానాలు, నర్సరీలు ఏర్పాటు చేసిందన్నారు. జాతీయస్థాయిలో 19 పంచాయతీ అవార్డులు తెలంగాణ రాష్ట్రానికి వచ్చాయని ప్రజాప్రతినిధుల కృషి తోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని ఇంకా రానున్న సంవత్సరంలో మరింత ప్రగతి సాధించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, ఎంపిడిఓ యేళ్ల అరుణ, ఎంపిఓ నందకిషోర్, రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, నాయబ్ తహశీల్దార్ సిహెచ్.భాస్కర్‌రెడ్డి, సర్పంచులు ఒరుగంటి వెంకటేశ్‌గౌడ్, బైరు రమాదేవి, కొంతం వెంకట్‌రెడ్డి, నిరుడి గీతాశ్రీనివాస్, బద్దం గోపాల్‌రెడ్డి, ఏనుగు కావేరి, కొమ్మిడి జలజ, నల్లోళ్ల యాదగిరి, చిలుగూరి మంగమ్మ, కాలేరు సురేశ్, ఎంపిటిసి సభ్యులు పులకంటి భాస్కర్‌రెడ్డి, కొమ్మిడి శోభారాణి, బొడ్డు వినోద, నిరుడి రామారావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, కీసరగుట్ట డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, మాజీ సర్పంచులు బైరు రాములుగౌడ్, చిలుగూరి సాయిలు, ఉపసర్పంచ్ ఉప్పు లింగేశ్వరరావు, సహకార సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, కౌన్సిలర్లు, వార్డుసభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి వేతనాలు సకాలంలో అందించాలి



మున్సిపల్ ఛైర్మన్‌కు, అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు.

**షాద్‌నగర్, మార్చి 24, (ప్రభాతవార్త) :** తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్యాలయాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల చేత వెట్టిచాకిరి చేయిస్తూ జీతాలు సకాలంలో అందించడం లేదని నిరసనగా రాష్ట్ర బీజేపీ పార్టీ ఎస్సీ మోర్చ పిలుపు మేరకు షాద్‌నగర్ నియోజకవర్గ ఎస్సీ మోర్చ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులకు సకాలంలో జీతాలు అందించాలని మున్సిపల్ అధికారులకు, ఛైర్మన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, దేపల్లి ఆశోక్, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంకనోళ్ల వెంకటేష్, వంశీకృష్ణ, మల్చారం మురళీ, మఠం ఋషికేష్, దోడల వెంకటేష్, అంతిగారి నరేష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**తాండూరు, మార్చి 24, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యుఎస్‌పిసి, టిఎస్‌యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు గత మూడు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు యుఎస్‌పిసి, టిఎస్‌యుటిఎఫ్ సంఘాల ఆద్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. తమకు వేతనాలు వెంటనే చెల్లించాలంటూ ఉన్నతాధికా రులకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఏడిది కాలంగా ఉపాధ్యాయులకు సంబంధించి అనేక బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు గత మూడు నెలలుగా జీతాలు చెల్లించక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేధన వ్యక్తం చేశారు. గతంలో అధికారుల కు పలుమార్లు ఉపాధ్యాయుల సమస్యలు విన్నవించగా కొన్ని బి ల్లులు మాత్రమే చెల్లించి చేతులెత్తే శారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఉపాధ్యాయుల వేతనాలకు నిధులు కేటాయింపులు చేపట్టినా, సరైన సమయంలో ఎయిడెడ్ ఉపాధ్యాయులకు వేతనాలు, బిల్లులు ఎందుకు చెల్లించడం లేదంటూ ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, ప్రతి నెల వేత నాలు అందేలా చ ర్యలు చేపట్టాలని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో ఎయిడెడ్ పాఠశాల ల ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## కంటి వెలుగును వినియోగించుకోవాలి

**కీసర, మార్చి24, ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకొని విజయవంతం చేయాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు, శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 9 వార్డులో విజయపురి కాలనీ వెల్ఫేర్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పౌరులందరికి ఐ స్క్రీనింగ్ చేస్తారన్నారు. చూపు లోపాలను సరిదిద్దడానికి అవసరమైన అన్ని కేసులను ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తారన్నారు. ఇతర కంటి సమస్యల అన్ని సేవలు ఉచితంగా అందిస్తారన్నారు. అవసరమున్న వారికి మందులు ఇస్తారన్నారు. తీవ్రమైన కంటి వ్యాధుల నివారణపై పౌరులకు అవగాహన కల్పిస్తారన్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని పేద, మధ్య తరగతి ప్రజలకు కంటి పరీక్షలు 100 రోజులు పాటు నిర్వహించి మందులు, కంటి అద్దాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షులు సత్యంరాజు, బిఆర్ఎస్ నాయకులు రేణుకుంట శివశంకర్, పైళ్ల మల్లారెడ్డి, కొత్త గోపాల్‌రెడ్డి, చెండి శ్రీనివాస్,, నర్సింహ్మ, బాలరాజు, శ్రీనివాస్, సోమరాజు, యాదయ్య, ప్రభాకర్‌రెడ్డి, రమేష్, సుధాకర్, చంద్రయ్య, ఎల్లయ్య, ఓజాలు, రజిత, శ్రీకాంత్, పరమేష్, వీరయ్య, బిక్షపతి, పాల్గొన్నారు.



నాగారం 9వ వార్డు విజయపురి కాలనీ వెల్ఫేర్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

## చిరుదాన్యాలపై అవగాహన కల్పించిన చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

నాగారం మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు విజయపురి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా (మిల్లేట్స్) చిరుధాన్యాలపై శుక్రవారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ రజిని, రమా, అనురాధ, సునీత, స్వరూప, మహేశ్వరి, హెల్త్ సూపర్‌వైజర్ చాముండీదేవి, ఆశ వర్కర్ వాణి, సరిత, ఎస్‌జిహెచ్ రజిత, కాలనీ వాసులు సత్యంరాజు, కొత్త గోపాల్‌రెడ్డి, చెండి శ్రీనివాస్, సోమ రాజు, రమేష్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



యజ్ఞా హోమాలు చేస్తున్న ప్రజా ప్రతినిధులు

**షాబాద్, మార్చి 24, ప్రభాతవార్త :** ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ముద్దెంగూడ, మల్లారెడ్డిగూడ సర్పంచులు కుర్వ జయమ్మసుదర్శన్, జంగయ్య తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని ఎర్రోనిగూడ, మల్లారెడ్డిగూడ గ్రామాల్లో మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహో త్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యజ్ఞయాగాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ సామ ప్రతాప్‌రెడ్డి, నాయకులు కూతు రు గోపాల్, గోవర్ధన్‌రెడ్డి, రాపోలు నర్సింలు, శ్రీనివాస్, రంగం ఆంజనేయులు, సత్య నారాయణ, విక్రమ్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్య, సంజీవ, బాలరాజు, రవీంద ్‌రెడ్డి, మీసాల యాదయ్య, రాజేందర్‌రెడ్డి, వెంకటయ్య, గ్రామస్థులు గోవర్ధన్‌రెడ్డి, మల్లారెడ్డి, మాధవరెడ్డి, నరసింహ్మారెడ్డి, రాంరెడ్డి, రఘురాంరెడ్డి, యాదగిరి, గోపాల్‌రె డ్డి తదితరులు ఉన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో పండుగ వాతావరణం

**యాచారం, మార్చి 24 ప్రభాతవార్త**

మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జాతీయ పంచాయితీ పురస్కాలను ఎంపిపి కొప్పు సుకన్య భాష, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, వైస్ ఎంపిపి కొడవకంకటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో పురస్కారాలను సర్పంచ్‌లు, కార్యదర్శులకు అందజేశారు. మండల పరిధిలోని 24 శాఖల్లో పనిచేస్తున్న వారి సేవలను గుర్తిస్తూ జాతీయ స్థాయిలో ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలను అందజేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మండల సర్వసభ్య సమావేశం అనంతరం ఎంపికైన సర్పంచ్‌లు, కార్యదర్శులకు సన్మానం చేసి అభినందించారు. సుమారు అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు హాజరై ఆనందంగా రోజంతా కార్యాలయంలో గడిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శైలజ, ఎంపీవో ఉమారాణి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



పురస్కార పత్రాలను అందుకుంటున్న సర్పంచ్‌లు, కార్యదర్శులు

## ప్రజల కంటిచూపు సమస్యలు తీర్చేందుకే కంటివెలుగు



గౌడ భవనంలో కంటివెలుగు శిభిరాన్ని పరిశీలాస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, కమీషనర్ వేమనరెడ్డి

**ఘట్‌కేసర్, మార్చి 24, ప్రభాతవార్త:** కంటివెలుగుతో ప్రజల దృష్టిలోపాలు తీరుతాయని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 15వ వార్డులోని గౌడ భవనంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటివెలుగు 43వ రోజు నేత్ర శిభిరాన్ని శుక్రవారం ఆమె పరిశీలించారు. మున్సిపల్ కమీషనర్ వేమనరెడ్డి, స్థానిక కౌన్సిలర్ బత్తుల నరేశ్‌యాదవ్‌లతో కలిసి ఆమె శిభిరాన్ని సందర్శించి అవసరమైన వారికి కళ్లజోళ్లను అందజేశారు. నేత్రవైద్యురాలు శిరీష, ఎఎన్ఎం విజయ, రాజేశ్వరీ, ఆశావర్కర్లు ప్రజలకు కంటిపరీక్షలు చేసి అవసరమైన చుక్కల మందు, కళ్లజోళ్లను అందజేశారు. దేశంలోనే కంటివెలుగు శిభిరం ఎక్కడా నిర్వహించలేదని తెలంగాణా రాష్ట్రంలోనే చేసి ప్రజల దృష్టిలోపాలను తీర్చుతున్నారని ఆమె పేర్కొన్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారు కంటి వెలుగులో నేత్ర పరీక్షలు చేయించుకొని కంటి సమస్యలను దూరం చేసుకోవాలని సూచించారు.

## గ్రామాభివృద్ధికి పాలకవర్గం కృషి: సర్పంచ్

**ఘట్‌కేసర్, మార్చి 24, ప్రభాతవార్త:** ప్రజాసమస్యలు తీర్చి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఘణాపూర్ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి అన్నా రు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ అనుబంధ గ్రామం లింగాపూర్‌లో శుక్రవారం సిమెంట్‌రోడ్డు పనులను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభిం చారు. గతంలో మల్కాజ్‌గిరి ఎంపీ-టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి నిధు ల కోసం విజ్ఞప్తి చేయగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.10 లక్షలు మంజూరు చేశారు. ఈమేరకు బాబుజగ్జీవన్‌రాం విగ్రహం నుంచి ప్రాథమిక పాఠశాల వరకు సిసి రోడ్డు నిర్మాణానికి పంచాయతీ పాలకవర్గం కొబ్బరి కాయలు కొట్టి పనులు చేపట్టారు. ఈకార్యక్రమంలో గ్రామకార్యదర్శి శశికుమార్, ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ నానావత్ రూప్‌సింగ్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ వేముల సత్యయ్యగౌడ్, మేడ్చల్ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, వార్డుసభ్య లు చిలుగూరి భాస్కర్, వేముల పద్మ, మందుల మయూరి, గుగులోత్ కాంతమ్మ, వర్త్య పవన్‌నాయక్, వేముల శోభ, కోఆప్షన్‌సభ్యులు వట్టి ఇన్నారెడ్డి, నానావత్ సురేశ్‌నాయక్, మాజీ వార్డుసభ్యులు గుర్జకుంట నర్సింహ్మ పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**కొందుర్గు, మార్చి 24, (ప్రభాతవార్త) :** మండల సర్వసభ్య సమావేశం శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ పోతురాజు జంగయ్య ఆధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ డాక్టర్ అంజనేయులు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా స్థానిక ఎమ్మెల్యే అంజ య్యయాదవ్ జడ్పీటీసీ ఎదిరా రాగమ్మలు హాజరుకాన్నట్లు ఆయన పేర్కొన్నారు.

**PUBIC NOTICE**

in respect of land bearing Survey No.164,165,212,213,214,215, admeasuring Ac.18-07 gts, Ac.0-10.Ac.1.05 gts, Ac.1-09 gts, Ac.2-24 gts and Ac.1-38 gts. total admeasuring Ac.25-12 gts, Situated at Korremula Village, Mandal Ghatkesar, Medchal-Malkajgiri District, my client Smt.Yerra Sulochana Goud and others filed 0.S.No.15 of 2023, on the file of District Judge, at Malkajgiri. My clients have also filed W.P.No.6905 of 2023, before the Hon'ble High Court of Telangana at Hyderabad. In both the cases Kasula Sivashanker Goud, B.Venkatesh, B.Panduraj and b.Sathaiah are parties. Apart from claiming share, my clients are seeking directions against H.M.D.A and Sub-Registrar etc,. Suppressing the above, the land is sought, to be sold by the above named persons. The General Public are hereby called upon not to deal with the above named lands with the above mentioned persons.

Notwithstanding this caution notice still if somebody choose to deal with above said persons and lands, the same will be treated as illegal and same will not be binding on my, clients

**CHINNAIAH BOMMALI**, ADVOCATE
Office at # 224, Padmalaya ambedkar Nagar, Jubilee Hills, Road No.78, Hyderabad.
Mobile:9849141238

**PUBLIC NOTICE**

The Public in General are hereby inform that my Client has filed **O.S. No.460 of 2009** pending on the file of the Hon'ble **X ADDITIONAL DISTRICT JUDGE** R.R. DIST COURT AT L.B. NAGAR with respect to all that land in Survey No.**214 & 215,** total admeasuring **Ac. 20.17** Guntas, Situated at Tondapally Village, Shamshabad Mandal, R.R. District against Balaiah & 19 others for specific performance of Agreement of sale. The Hon'ble court was pleased to pass injunction orders restraining Balaiah and others from alienating, transferring, creating third parties rights in the above said property in **I.A. No.1598/2009** dated 28-07-2009 **till further orders.**

That my clients came to know that the Balaiah family members are trying to create third parties right by suppressing the pendency of the suit and injunction orders.

Therefore the general public/institution/company etc are hereby informed and cautioned not to enter into any type of transactions, documents, Agreements, sale deed etc, even though if anybody enter into any type of documents under what so ever in nature will be doing on their own risk and consequence and the same will be not binding on my clients.

**Sd/- MURLI NARAYAN BUNG**
**GOPESH NARAYAN BUNG**
**Advocates**
Off: 208 & 209, 2nd Floor, Sherza Estate, 5-3-989, Nizam Shahi Road, Hyderabad-195.
**Ph: 9849016120**

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client **SRI. KADUKUNTLA MALLIKARJUN REDDY.** S/o. Sri. **KADUKUNTLA RAM REDDY** aged about 50 years. R/o. H.No.8-7-92/A/220, 221/401, Sri Hari Hara Nilayam, Hastinapuram, Anupama Nagar. Karmanghat, Vaishali nagar Post, Ranga Reddy District-500079, Telangana State, has entered into agreement of Sale with Sri. PALLE RAJINIKANTH GOUD, S/o. Sri. P. BAL RAJ GOUD. aged about 42 years, R/o. H.No.1-85/1, ADIBATLA Village, Ibrahimpatnam Mandal, Ranga Reddy District -501510, Telangana State (Vendor/Agreement holder) for the purchase of all that the piece and parcel of the Open Plot No.43, admeasuring 295 Sq.Yards, or 246.64 Sq.Mtrs., in Survey No.72/A, B, Situated at ADITHYA NAGAR, ADIBATLA Village, Ibrahimpatnam Revenue Mandal, Under Adibatla Municipality, Ranga Reddy District, for a valuable sale consideration. In case any person or persons have any right or interest in the above property or have any objection for sale of the above said property shall lodge their protest to the undersigned within 07 days from the date of publication of this notice, with all relevant documents in support of their claim failing which my client will complete the sale transaction and no claims shall be entertained thereafter. This is for the information of general public. **SCHEDULE OF THE PROPERTY** All that the piece and parcel of the Open Plot No.43, admeasuring 295 Sq.Yards, or 246.64Sq. Mtrs., in Survey No.72/A, B, Situated at ADITHYA NAGAR, ADIBATLA Village, Ibrahimpatnam Revenue Mandal, Under Adibatla Municipality, Ranga Reddy District and bounded by: **NORTH** : Plot No.44, **SOUTH** : 40' Wide Road , **EAST** : 30' Wide Road **WEST** : Plot No.32.

**JAKKULA UMAMAHESWARA RAO,**
Advocate
Ground Floor, H.No.18-67, Pushpa's Prasantha Nilayam, Road No.4, KamalaNagar, Chaitanyapuri, Hyderabad-60.
**Cell. No. 9030000804, 9849010250**

## పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఎంపిడిఓకు వినతిపత్రం అందజేస్తున్న పారిశుధ్య కార్మికులు
పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 24,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కారించాలని కోరతు శుక్రవారం ఎంపిడిఓ మహేష్‌బాబుకు పారిశుధ్య కార్మికులు వినతపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల క్రమం తప్పకుంట వేతనాలు అందించాలని అన్నారు. తమకు నెలకు ఇస్తున్న రూ.8500లను ఇద్దరు, ముగ్గురికి కలిపి ఇవ్వడం సరికాదని అన్నారు. పెరిగిన నిత్యవపర ధరలకు అనుగునంగ జీతాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల ప్రకారం పనులు కల్పించి వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మమ్మ, వీరేష్, నీలమ్మ, లాలయ్య, యాదయ్య, లక్ష్మయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

## మీ మెప్పుకోసం ప్రజలను ఇబ్బంది పెడతార

### కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 24,(ప్రభాతవార్త):** బీఆర్ఎస్ పార్టీ నాయకుల మెప్పుకోసం గ్రామాల్లోని అమాయన ప్రజలను ఇబ్బంది పెడతారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలో ఏర్పాటు చేసిన విలెకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మెళనం కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన మహిళలకు పావుల వడ్డికి రుణాలు ఇస్తామని మోసపూరిత మాటలు చెప్పి మహిళలను రప్పించారని అన్నారు. గ్రామాల్లో వ్యవసాయ పనులకు, కూలీ పనులకు వెళ్లే మహిళలు సమావేశానికి వచ్చారు. దీంతో వారి కూలీ డబ్బులు, వ్యవసాయ పనులు మానుకుని సభకు వచ్చారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు. ఈ విలెకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు, కృష్ణారెడ్డి, చంద్రశేఖర్, నరేందర్, సురేందర్, రవి, విష్ణువర్ధన్‌రెడ్డి, శివకుమార్, బాలయ్య, భాను, మోహన్ పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 24,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎదిర గ్రామంలో శుక్రవారం సిసి రోడ్డు పనులను ఎంపిడిఓ మహేష్‌బాబు ప్రారంబించారు. గ్రామంలో సిసి రోడ్లు వేయడం వల్లన కాలనీలు శుబ్రంగా ఉంటాయని అన్నారు. ప్రభుత్వం నుంచి విడుదల అవుతున్న నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సత్యప్రమోద్‌రావు, రాములు, బీమ్‌రాజు. యాదయ్యగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సామస్వామి పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### -చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి



చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, దామరగిద్ద సర్పంచ్ వెంకటేశంగుప్తాలకు ఉత్తమ అవార్డులను అందజేస్తున్న చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి

**చేవెళ్ళ, మార్చి 24, ప్రభాతవార్త**
పల్లెలు అభివృద్ధి చేందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చేందుతుందని, పల్లెల అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ ఉత్తమ పంచాయతీ పురస్కారాల్లో భాగంగా మండల స్థాయిలో ఉత్తమ అవార్డులను ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, వైస్ ఎంపిపి శివప్రసాద్‌తో కలిసి చేవెళ్ల మండలంలోని 26 మంది ఉత్తమ సర్పంచులు, ఉత్తమ గ్రామ కార్యదర్శులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు. రాజకియాలకు అతీతంగా ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలను అందజేస్తున్నామన్నారు. చేవెళ్ల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజ్‌కుమార్, సర్పంచులు వెంకటేశంగుప్తా, సురేందర్, జాంగీర్, రమేష్‌గౌడ్, మానిక్యరెడ్డి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణం శుభపరిణామం

### -డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి

**కందుకూరు, మార్చి 24, ప్రభాతవార్త:** గిరిజనుల అభివృద్ధికి పేద్దపీట వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షలు చల్లా నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కందుకూరు మండలం గుమ్మడవెళ్ళి తాండాలో జరిగిన సంత్ సేవాలాల్ మహరాజ్ శక్తి స్వరూపిని జగదాంబ మాత అమ్మవారు గుడి శంకుస్తాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గిరిజనుల ఆరాధ్యదైవం అమ్మవారి గుడి నిర్యానం చేపట్టడం సంతోశకరమన్నారు. అమ్మవారి కరునా కటాక్షాల వలన ప్రజలంతా సుఖసంతోశాలతో అయురారోగ్యాలతో పాడి పంటలతో అభివృద్ధి సాదించాలన్నారు. మారుతున్న కాలాలకు అనుగునంగా గిరిజనులు సమాజంలో సముచిత స్తానంలో నిలవాలన్నారు. వారి ప్రగతికి కాంగ్రేస్ పార్టీ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని అమ్మవారి చల్లని దీవెనలతో భక్కుల అశల మేరకు నిర్విగ్నంగా త్వరలో పూర్త కావాలని అకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఎస్టి సెల్ అధ్యక్షులు సబావత్ గణేష్‌నాయక్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ వైస్ చేర్మెన్ చిగురింత నర్సింహ్మారెడ్డి, పెద్దిబావి సుదర్శన్‌రెడ్డి, కాంగ్రేస్ పారీ్ట మండల వర్కింగ్ ప్రసిడెంట్ కె రాణాప్రతాప్‌రెడ్డి, నాయకులు వెంకటేష్‌గౌడ్, అఫ్జల్‌బేగ్, డిల్లి శ్రీదర్, జగదీష్, రాజశేఖర్‌రెడ్డి, నవీన్, కుమార్, మాజీ సర్పంచ్ శ్రీనునాయక్, దేవిలాల్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.



గుమ్మడవెల్లి తాండాలో గుడి శంకుస్థాపన పూజలో పాల్గొన్న నాయకులు



నందిగామలో ఉత్తమ గ్రామపంచాయతీల సర్పంచులకు ,కార్యదర్శులకు అవార్డులిచ్చి సన్మానిస్తున్న జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ తదితరులు



సర్పంచ్, పంచాయితీ కార్యదర్శిని సన్మానిస్తున్న ఎంపిపి, జడ్పిటీసీలు



జిపిలకు అవార్డుల పంపిణీ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు



తలకొండపల్లిలో గ్రామపంచాయతీలకు అవార్డులు ప్రధానం చేస్తున్న దృశ్యం



సన్మానిస్తున్న ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి



అవార్డు పత్రం అందుకుంటున్న అయ్యవారిపల్లి సర్పంచి దంపతులు, పంచాయతీ కార్యదర్శిలు.



అవార్డు పత్రాన్ని స్వీకరిస్తున్న సర్పంచి సత్యమ్మ



అవార్డులు అందున్న ఆయా గ్రామాల సర్పంచ్‌లు,కార్యదర్శులు

# ఉత్తమ గ్రామపంచాయతీలకు అవార్డులు ప్రదానం

### నందిగామ మండలంలో

**నందిగామ మార్చి24,ప్రభాతవార్త :** ప్రగతికి పట్టుగొమ్మలు గ్రామపంచాయతీలని,గ్రామాభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని,ప్రణాళిక బద్ధంగా,సమిష్టి కృషితో ముందుకు సాగితే అవార్డులు,రివార్డులు సొంతమవుతాయని ఆదిశగా సర్పంచ్‌లు పని చేయాలని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు.శుక్రవారం నందిగామ మండల కేంద్రంలో వైస్ ఎంపిపి ఎం.మంజుల అధ్యక్షతన జరిగిన నేషనల్ పంచాయతీ రాజ్ అవార్డులు -2023 సంవత్సరానికే గాను ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపికైన సర్పంచ్‌లకు, కార్యదర్శులకు ప్రశంస పత్రాలను అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ అవార్డుల ప్రధానోత్సవంలో ఎంపిడివో బాల్‌రెడ్డి,ఎంపిఓ గిరిరాజ్,ఐసిడిసి నాగమణి,సర్పంచ్‌లు, అప్పరెడ్డి గూడ జె.కె నర్సింలు,రంగాపూర్ రమేష్ గౌడ్,బండోనిగూడ జెట్టకుమార్,బుగ్గోని గూడ సర్పంచ్ బండి నీలమ్మరాజు,వెంకమ్మ గూడ సర్పంచ్ బుయ్యనీ రజనీత వీరేందర్ గౌడ్,వీర్లపల్లి సర్పంచ్ చిర్ర రాములమ్మ,మొత్కులగూడ సర్పంచ్ వానరాసి ఎల్లమ్మ,మేకగూడ సర్పంచ్ పాండురంగారెడ్డి,కార్యదర్శి నరేష్,నందిగామ కార్యదర్శి మల్లిఖార్జున రెడ్డి,మామిడిపల్లి సర్పంచ్ గడ్డం కవిత శ్రీనివాస్,కణ్ణాశాంతి వనం సరిత,పదకొండు గ్రామపంచాయతీల కార్యదర్శులు, శ్రీనివాస్‌లు గూడ సర్పంచ్ చంద్రారెడ్డి,నర్సప్పగూడ సర్పంచ్ గొవిందు అశోక్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

### జిల్లెడు చౌదరిగూడ మండలంలో

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 24,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లకు శుక్రవారం ఉత్తమ గ్రామ పంచాయితీ ఆవార్డులను ఎంపిపి యాదమ్మ, జడ్పిటీసి బంగారు స్వరూపలు సర్పంచ్‌లకు అందజేశారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయితీ వికాస్ పురష్కార్ వారు గ్రామ పంచాయితీలకు అవార్డులను అందజేసినట్లు ఎంపిడిఓ మహేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లను, పంచాయితీ కార్యదర్శులను ఎంపిపి, జడ్పిటీసిలు శాలువాలతో సన్మాణించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ విజయ్ కుమార్‌పాల్, పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

### కందుకూరు మండలంలో

**కందుకూరు, మార్చి 24, ప్రభాతవార్త:** పురస్కారాలు బాద్యతలను పెంచుతాయని ఇదే స్పూర్తిని కొనసాగిస్తు గ్రామాల ప్రగతిలో ముందుకు సాగాలని కందుకూరు ఎంపిపి మంద జ్యోతిపాండు, జెడ్పిటిసి బొక్క జంగారెడ్డిలు సూచించారు. 2021-22 సంవత్సరం గ్రామ పంచాయతీల వారిగా 9 అంశాలకు సంబందించి గ్రామ పంచాయతీల పనితీరును గర్తించి ప్రభుత్వం యన్‌పిఎ అవార్డులను ప్రకటించడం జరిగిందన్నారు. శుక్రవారం కందుకూరు మండల కేంద్రంలో జరిగిన యన్‌పిఎ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో పురస్కార పత్రాలను ప్రజా ప్రతినిదులైన సర్పంచ్‌లకు అందించారు. అవార్డులను అందుకున్న ప్రజా ప్రతినిదులు సర్పంచ్‌లు మాట్లాడుతు గ్రామంలో ప్రజల సహకారం, పెద్దల ప్రోత్సాహం, జిపి పాలకమండలి తోడ్పాటు వలన ఈ అవార్డులను అందుకోవడం జరుగుతుందని ఇదే స్పూర్తిని బలంగా స్వీకరించి గ్రామాల అభివృద్ధికి సంపూర్ణసహకారం అందించి ప్రజలకు సేవచేసే అవకాశాన్ని కొనసాగేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జి శమంతా ప్రభాకర్‌రెడ్డి, ఎంపిడిఓ వెంకట్రాములు, ఎంపిఓ విజయలక్ష్మి, అయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### తలకొండపల్లి మండలంలో

**తలకొండపల్లి మార్చి24,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ఉత్తమ గ్రామ పంచాయతీల ఎంపికైన సర్పంచ్‌లకు ,కార్యదర్శులకు పూలదండలు శాలువాతో మెమొంటోలను అందజేసి సన్మానించారు.కార్యక్రమంలో ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి,ఎంపిడివో శ్రీకాంత్,ఎంపిఓ మండలంలోని గ్రామ సర్పంచ్‌లు,కార్యదర్శులు పాల్గొన్నారు.

### కొత్తూర్ మండలంలో

**కొత్తూర్, మార్చి 24, ప్రభాతవార్త :** నిబద్ధతతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తే అవార్డులు దానంతట అవే వస్తాయని ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. కొత్తూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ పురస్కారాలు పొందిన గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులకు ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి, జడ్పీటీసీ శ్రీలతసత్యనారాయణ ఘనంగా సన్మానించారు. కొత్తూర్ మండలంలోని 12 గ్రామపంచాయతీలకు గాను 27విభాగాల్లో పురస్కారాలు వరించాయి. ఇందులో పెంజర్ల 4, ఇన్ముల్‌నర్వ 3, మల్లాపూర్ తండా 3, మల్లాపూర్ 3, ఎనుగుమడుగు తండా 3, గూడూరు 2, ఎస్‌బిపల్లి 2, కొడిచెర్ల 2, మక్తగూడ 2, తీగాపూర్ 1 విభాగంలో అవార్డులను గెలుచుకున్నాయి. ఈసందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులను ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి, జడ్పీటీసీ శ్రీలత ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో శరత్‌చంద్రబాబు, డిప్యూటీ తహసీల్దార్ సంగ్రామ్‌రెడ్డి, ఎంపీవో నరసింహా, సర్పంచులు మామిడి వసుంధరమ్మ, వద్దే తులసమ్మ, అరుణ రమేష్, అంబటి ప్రభాకర్, రవినాయక్, బ్యాగరి సత్తయ్య, అజయ్‌నాయక్, సంతోష్‌నాయక్, ఎంపీటీసీలు రవీందర్‌రెడ్డి, దేశాల అంజమ్మ, ఉపసర్పంచ్ దశరత్‌నాయక్, బాల్‌రాజ్, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ పద్మారావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణయ్యయాదవ్, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శ్రీశైలం, వివిధ గ్రామాల సెక్రటరీలు, అధికారులు తదితరులు ఉన్నారు.

### షాద్‌నగర్ మండలంలో

**షాద్‌నగర్, మార్చి 24, (ప్రభాతవార్త) :** దేశం, రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే ముందు గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందాలని, అప్పుడే అన్ని రంగాల్లో రాణించగలమని పీర్జాపూర్ గ్రామ సర్పంచి సత్యమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ ఆవరణలో ఎంపీడీఓ, ఎంపీపీ, జడ్పీటీసీల ఆధ్వర్యంలో దిన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ వికాస్ అవార్డుల పత్రాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ అవార్డుల్లో భాగంగా పీర్జాపూర్ గ్రామ పంచాయతీ పేదరిక నిర్మూలన విభాగంలో నేషనల్ పంచాయతీ అవార్డు దక్కించుకుంది. దీంతో ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీడీఓలు గ్రామ సర్పంచి సత్తమ్మను, పంచాయతీ కార్యదర్శులను ఘనంగా సన్మానించి అవార్డు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీడీఓ తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

### ఫరూఖ్‌నగర్ మండలంలో

నేషనల్ పంచాయతీ అవార్డులో ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధి విభాగంలో దిన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ వికాస్ అవార్డును దక్కించుకుంది. ఈ మేరకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ ఎంపీపీ ఖాజాఇద్రీస్, జడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి, ఎంపీడీఓ చేతుల మీదుగా అవార్డు పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా అయ్యవారిపల్లి గ్రామ సర్పంచి లక్ష్మీరమేష్ మాట్లాడుతూ... పంచాయతీ కార్యదర్శిల సహాయ సహకారాలు పుష్కలంగా ఉండటంతోనే గ్రామాన్ని అభివృద్ధి చేయడంతో తమ వంతు కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఎంపీపీ, జడ్పీటీసీ, అధికారులు గ్రామ అభివృద్ధికి ఎప్పటికప్పుడు నిధులు సమకూర్చి తమ గ్రామాభివృద్ధికి సహాకరించారని, ఈ సందర్భంగా వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఇదే స్పూర్తితో మునుమ్ముందు గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఖాజాఇద్రీస్, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, ఎంపీడీఓ, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

### కడ్తాల మండలంలో

**కడ్తాల్,మార్చి 24 ప్రభాతవార్త :** కడ్తాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కమ్లి మోత్యానాయక్ అధ్యక్షతన శుక్రవారం పంచాయతీలకు దీన్ దయాళ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల జడ్పీటీసి దశరథ్ నాయక్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కడ్తాల మండలంలోని 27 గ్రామ పంచాయతీలకు అవార్డులు రావడం గర్వించదగ్గ విషయమని గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న పనులు సేవలకుగాను కేంద్ర ప్రభుత్వం వివిధ విభాగాల్లో ఉత్తమ పురస్కారాలు అందజేసిందని అన్నారు. జాతీయ గ్రామ పంచాయతీ అవార్డు పురస్కారంలో భాగంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులకు అవార్డులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఆనంద్, ఎంపిడిఓ రామకృష్ణ,ఎంపిఓ మధుసూదనాచారి, సర్పంచ్‌లు లక్ష్మినరసింహారెడ్డి, కమ్లిబిచ్చనాయక్, సుగుణ, విజయ లక్ష్మి, శ్వేత,రవిందర్,సేవ్యనాయక్, రవిందర్‌రెడ్డి, హరిచందర్, భాగ్యమ్మ, నాగమణి, భారతమ్మ, రాము, యాదయ్య, పాం డు, ఎంపిటిసి సభ్యులు బొప్పిడిగోపాల్, ఉప సర్పంచ్ వినోద్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# శ్రీరేణుక ఎల్లమ్మ వీధి నాటక ప్రదర్శన

**కొత్తూర్, మార్చి 24, ప్రభాతవార్త :**
తరతరాలుగా సంప్రదాయబద్ధంగా గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేసుకున్న సంప్రదాయ కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ పిలుపునిచ్చారు. కొత్తూర్ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద వీరాంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో పి.భీమయ్యగౌడ్ పర్యవేక్షణలో శ్రీరేణుక ఎల్లమ్మ స్టేజి నాటకం గురువారం ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర యాదవ్ పాల్గొని స్టేజీ నాటకాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... .నేడు ఆధునిక డిజిటల్ ప్రపంచంలో సినిమాలపై మోజుతో స్టేజి నాటకాలపై ఆదరణ తగ్గిపోతుందన్నారు. నానాటికి స్టేజి నాటకాలు స్టేజి నాటకకళాకారుల చరిత్ర అంతరించిపోతుందని నాటి చరిత్రను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈకార్యక్రమంలో వీరమోని వెంకటేష్, శివచారి, మేకల రాఘవేందర్‌యాదవ్, వీరాంజనేయ భజన మండలి సభ్యులు, అర్జునయ్యగౌడ్, శంకర్, యాదగిరిచారి,రఘుపతిగౌడ్, పిట్టల బాల్‌రాజ్‌గౌడ్, గోపాల్‌గౌడ్, మంగలి కృష్ణయ్య, యాదగిరిగౌడ్, మల్లేష , ఎల్.యాదగిరి, వెంకటయ్య, కిష్ట య్య, శ్రీనివాస్‌రెడ్డి, బిక్షపతిగౌడ్, విష్ణుచారి, బాల్‌చారి, చంద్రయ్య, సత్యనారాయణ, భజన మండలి సభ్యులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



వీధి నాటక కళాకారులతో ప్రజాప్రతినిధులు

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపిపి



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

**కొత్తూర్, మార్చి 24, ప్రభాతవార్త :**
కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో కాంతి నింపుతుందని ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి తెలిపారు.శుక్రవారం కొత్తూర్ మండలంలోని మల్లాపూర్ తాండ సర్పంచ్ రవినాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి హాజరై కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ మానస పుత్రిక అయిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. ఈఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ దశరథ్‌నాయక్, పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్‌నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షులు జయేందర్‌రెడ్డి, శంకర్,పీఏసీఎస్ డైరెక్టర్ చిర్ర రాజు, రవినాయక్, తండవాసులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



విద్యార్థులకు ప్యాడ్‌లు, స్టేషనరీని పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్

**శంకర్‌పల్లి, మార్చి 24 , ప్రభాతవార్త :**
విద్యార్థులు బాగా చదవి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని కస్తూర్బా కళాశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను, స్టేషనరీని అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రణాళికతో చదవి పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. పరీక్ష సమయానికి గంట ముందు సెంటర్‌కి వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ మధురవాణి తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘాల చైతన్యం కోసం సహకారం అందిస్తా



ఆర్థిక సహాయం అందజేస్తున్న జడ్పీటీసీ

**షాబాద్, మార్చి 24, ప్రభాతవార్త :**
అంబేద్కర్ యువజన సంఘాల చైతన్యం కోసం తనవంతుగా పూర్తి సహకారం అందిస్తానని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. సీతారాంపూర్ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహం కోసం తనవంతుగా రూ.1లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారత రాజ్యాంగ నిర్మాతగా దేశంలో అసమానతలు తగ్గించి సమసమాజాన్ని ఏర్పాటు చేయడం కోసం తపించిన అంబేద్కర్ ఆశయాలను సాధించవల్సిన అవసరం ఉందన్నారు. అందుకుగాను ప్రజాచైతన్యం ఎంతో అవసరం అన్నారు. అంబేద్కర్ ఆశించిన విధంగా అందరూ విద్యావంతులై, అభివద్ధి ఫలాలను ఆస్వాదించినప్పుడే భారతదేశంలో నవసమాజం ఏర్పడుతుందని, అందుకోసం అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పాండురంగారెడ్డి, మాజీ సర్పంచ్ సురేష్, చించెట్టి మణి, మహేందర్, నర్సింహ్మాచారి, మంగళ రాజు, మహేందర్, రవి, బుగ్గరాములు, పోతురాజు, యాదయ్య, తోపుగొండ నర్సింలు, భరత్, భాస్కర్, గోవుల బుగ్గ రాములు, వంశీ, చిన్నయ్య, రవీందర్ తదితరులు ఉన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**మొయినాబాద్, మార్చి 24, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని మోత్కుపల్లి గ్రామంలో శోక సంద్రంలో ఉన్న ఓ కుటుంబానికి గ్రామ సర్పంచ్ రామచెందర్ 5000 ఆర్థిక సహాయం అందించాడు, అదేగ్రామానికి చెందిన శివన్నోల్ల పెంటయ్య, గ్రామ సినియర్ కోఆప్షన్ మెంబర్ మరణించడం జరిగింది, వెంటనే గ్రామ సర్పంచ్ రత్నం, శోకసంద్రంలో ఉన్న పెంటయ్య కుటుంబాన్ని పరమార్శించి, 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాడు భవిష్యత్‌లో కూడ కుటుంబానికి అండగా ఉంటానని బరోసా ఇచ్చాడు, కుటుంబం ఆయనకు కృతజ్ఞాతలు చెల్లించారు, గతంలో కూడ సర్పంచ్ రత్నం ఆకస్మికంగా ఏ కుటుంబంలో మరణించినా ఆయ నకు తోచిన ఆర్థిక సహాయం అందిస్తాడు, ఈ సందర్బంగా సర్పంచ్ రత్నం మాట్లాడుతూ ఏ కుటుంబంలో ఆపద ఉన్నా నా ఇంటికి ఆపద వచ్చినట్లు నాకు అనిపిస్తుందని, ఒక గ్రామ సర్పంచ్‌గా గ్రామంలో ఏవరికి ఆపదవ చ్చినా నా బాద్యతగా సహయ సహకారాలు అందిస్తానని అన్నారు, ఈ కార్యాక్రమంలో ఉప్ప సర్పంచ్ కిరణ్, గ్రామస్తులు తధితరులు పాల్గోన్నారు,

## మహిళల సమస్యలను పరిష్కారించాలని వినతి



తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 24,(ప్రభాతవార్త):** మహిళల సమస్యలను పరిష్కారించాలని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ సభ్యులు తహసీల్దారు విజయ్‌కుమార్‌కు శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం 55సంవత్సరాలు నిండిన మహిళలకు రూ.5వేలు పింన్షను, భూమిలేని ధళిత మహిళలకు 5ఎకరాల భూ పంపిణీ, మహిళ కూలీలకు ఉచిత ప్రయాణ ఏర్పాట్లు తదితర సౌకర్యాలను ప్రభుత్వం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నర్సమ్మ, నీలమ్మ, సుక్కమ్మ, లక్ష్మమ్మ ఉన్నారు.

## చికిత్సకు ఆర్థిక సహాయం

**తలకొండపల్లి మార్చి24,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల కేంద్రంలో గత రెండు నెలల క్రితం సంపత్ కుమార్ అనే వ్యక్తం కేశవ స్వామి తేర్ కింద పడి కాలు గాయాలు కావడంతో ఆస్పత్రి చికిత్స కోసం జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గతంలోనే ఉప్పల ట్రస్ట్ ద్వారా 50వేల రూపాయలను సహాయం చేశారు.ఇప్పుడు తండ్రి బాటలో కుమారుడు డాక్టర్ అనిల్ తన సొంతంగా 50వేల రూపాయల చెక్కును సంపత్ కుమార్ వాళ్ల నాన్న రామకృష్ణకు అందజేశారు.

## డిపో మేనేజర్‌కి వినతిపత్రం అందజేత



**తలకొండపల్లి మార్చి24,ప్రభాతవార్త :** ప్రజలవద్దకి ఆర్టీసీ అనే కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చిన డిపో మేనేజర్ మరియు సిబ్బంది సర్పంచ్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కల్వకుర్తి నుండి వయా యంగంపల్లి ఇప్పపాడ్ గట్టుఇప్పలపల్లి ,చంద్రధన తొమ్మిది రేకుల చిన్నరేవల్లి ,ఇప్పలపల్లి కమ్మదనం షాద్‌నగర్ వరకు బస్సు నడపాలని సర్పంచ్ గ్రామస్తులు డిపో మేనేజర్ వినతిపత్రం అందజేసి కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,గ్రామస్తులు రేనురెడ్డి,వనం శివయ్య,నిజాం, చంద్రయ్య, రాజు, రాజేందర్,కృష్ణా రెడ్డి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**తలకొండపల్లి మార్చి24,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలంలో రోడ్డుపై వెళ్తూ ఆవుకు తగిలి తీవ్ర గాయాలు అవడంతో హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది.తలకొండపల్లి ఎస్సై వెంకటేష్ వివరాల ప్రకారం ..ఈనెల 19న తలకొండపల్లి మండలంలోని ఆర్యా నాయక్ గ్రామపంచాయతీ పరిధిలో గల సూర్య తండాకు చెందిన జర్పుల గోగ్య తన కుమారుడైన జరుపుల మహేష్ తన బైక్‌పై కడ్తాల్ నుండి తలకొండపల్లి వస్తుండగా మార్గమధ్యంలోని పడకల్ గేట్ సమీపంలో సక్రూ నాయక్ చెందిన ఆవులు ఆకస్మాత్తుగా రోడ్డుపైకి రావడంతో బైక్‌పై వస్తున్న మహేష్ ఆవుకు తగిలి తీవ్ర గాయాలకు గురయ్యారు.వెంటనే హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా గురువారం మధ్యాహ్నం మృతి చెందాడు.మృతుని తండ్రి గోగ్య శుక్రవారం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

